# శ్రీమతి - స్టీల్ డ్రమ్ము

తమిరిశ జానకి



"ఏవండీ! ఇవాళ మీకు సెలవే కదా?" భార్య సుందరవల్లి ప్రశ్నకి భయం భయంగా చూశాడు విశ్వనాథం.

ఏం కొంప మునుగబోతోందో...

"షాపింగ్‌కు వెళ్దామండీ ఇవాళ..." కాఫీ అందిస్తూ ఆవిడగారన్న మాట ఆటంబాంబులా పేలింది విశ్వనాథం చెవుల్లో. గ్లాసందుకున్న చెయ్యి వణికిపోతోంది.

మొదటిసారి దొంగతనం చేస్తున్న వాడి చెయ్యిలా ఇలా వొణికిపోతోందేమిటి నా చెయ్యి? ఛ... ఛ... ఇదేం పోలిక? దొంగతనం చేసేవాడి చెయ్యి ఎలా వణుకుతుందో నాకేమన్నా అనుభవమా? నేనెప్పుడన్నా దొంగతనం చేశానా?

"ఏమిటి?... షాపింగ్ అనగానే నోట్లో నాలికా కొండనాలికా రెండూ లేని వాడిలా అలా అయిపోయారు?"

"నాలుగేళ్ళా అయిదు నెలలా ఆరు రోజుల కిందటే ఆ రెండూ నాకున్నాయన్న విషయం మర్చిపోయాన్లే..."

"అబ్బో! పెళ్ళయి ఎన్ని రోజులైందో బాగానే లెక్క గట్టారే?"

"అదొక్కటే రోజూ లెక్క పెట్టుకుంటూ ఉంటాన్లే..."

"ఎందుకో?"

"పెళ్ళి నూరేళ్ళ పంట అంటారుగా! ఆ నూరేళ్ళూ ఎప్పుడు గడుస్తాయా అని రోజూ లెక్క పెట్టుకుంటూ ఉంటాను మరి..."

"మీలాంటి వాడిని కట్టుకున్నందుకు... షాపింగ్‌కి ఎన్ని గంటలకి బయలుదేరితే బావుంటుందంటావు?"

షాపింగ్ అన్న ఆ మూడక్షరాలూ మంత్రం వేసినట్టు ఆమె మాటల్ని పూర్తి చెయ్యనీయకుండా టక్కున కట్ చేశాయి.

"భోజనం అవగానే బయలుదేరి వెళ్దామండీ..."

"ఏం కొనాలి? మూడు రోజుల కిందటే

సదా తీసుకెళ్ళాను షాపింగ్‌కి..."

"ఆ రోజు కొనుక్కున్న రెండు మ్యాచింగ్ బ్లౌజ్ పీస్‌లూ షేడ్ కొద్దిగా కనీ కనిపించకుండా తేడా ఉన్నట్టు ఇప్పుడనిపిస్తోందండీ... వేరేవి తీసుకుంటాను".

"సరే... ఇప్పుడు బ్రేక్‌ఫాస్ట్ ఏమిటి?"

"పెందరాళే అన్నం తిని బయలుదేరదామండీ. టిఫిన్ తింటే పెందరాళే అన్నం తిన్లేం కదా! వంట మొదలెట్టేస్తాను".

అయింది మంగళం... సెలవురోజు బ్రేక్‌ఫాస్ట్ హుళక్కి.

నిన్న కొని తెచ్చిన వంకాయలు, మామిడికాయలు, కొబ్బరికాయ గుర్తొచ్చాయి విశ్వనాథానికి. పోస్లే గుత్తి వంకాయ కూర చేస్తుందేమో... మామిడికాయ పప్పులో వేస్తుంది. కొబ్బరికాయ పచ్చడీ చేస్తుందిలే. నిన్న చెప్పిందిగా అవన్నీ ఈ రోజు చేస్తానని పెందరాళే వడ్డించేస్తానంటోందిగా. టిఫిన్ పెట్టకపోతే పెట్టకపోయింది... భోజనం ఆ ఐటమ్స్ అన్నిటితో దిట్టంగా లాగించేస్తేసరి...

గడ్డం, స్నానం కానిచ్చి లొట్టలేసుకుంటూ పేపరు పుచ్చుకుని వాలు కుర్చీలో వెనక్కి జారబడ్డాడు.

ఏవో మంచి మంచి వాసనలు బాగానే వస్తున్నాయి. ముక్కు బాగానే పనిచేస్తోంది. ఎటోచ్చీ టిఫిన్ లేకపోతే పోయింది. రోజూ తాగే రెండోసారి కాఫీ కోటాకి అన్యాయం జరిగితే ఎలా? ఇంతవరకూ రాలేదు రెండోసారి కోటా... వంటింటి దగ్గరకెళ్ళి అడగడానికి భయం తొందరగా తెమలాలి కదండీ... అంటూ ఏదన్నా పని అందుకోమంటుందేమో... ఇరుక్కుపోవాలి. ఈవిడగారికి ఎదురుగా ఏదన్నా ఆకారం కనబడిందంటే చాలు పని చెప్పకపోతే తోచదు. ఏ పనీ లేకపోతే ఆశమ్మ పోశమ్మ కబుర్లన్నా విన మంటుందక్కడ నిలబడి. నమ్మడానికి లేదు. తన జాగ్రత్తలో తనుండాలి. బెట్టుగా కూర్చున్నాడు. లేవలేదు. వీధి గుమ్మంలో అలికిడైంది. కుర్చీ లోంచే ఒంగిచూశాడు. "పాత పేపర్లండీ..." నల్లబనీను ఎర్ర లుంగీ మెట్టుమీద కూర్చున్నాడు. "ఇదుగో... పాతపేపర్లు కావాలా?" వంటింట్లోకి వినిపించేలా ఓ కేక వేశాడు.

"పాత పేపర్లా? నాకెందుకూ? నేనిక్కడేమన్నా అలమార్లు దులిపి సద్దుతున్నానా?"

"అక్కర్లేదుటోయ్..."

వెర్రాడిని చూసినట్టు అదో రకంగా ఓ చూపు చూశాడు వాడు.

"ఈ రోజు రమ్మని పాత పేపర్లు చాలా ఉన్నాయని మొన్న చెప్పారండీ అమ్మగారు..." మెల్లగా నసుగుతున్నట్టే అన్నాడు వాడు.

## టాలీవుడ్‌కి టాటా చెప్పనున్న సదా!

'వెళ్ళవయ్యా వెళ్ళు' అంటూ తెలుగు జనాన్ని ఆకట్టుకున్న భామ సదా ఇక టాలీవుడ్‌కి టాటా చెప్పనుందని బోగట్టా! హిందీ సినిమా అవకాశాల కోసం ఎదురు చూసిన సదాకి బాగానే ఆఫర్లు వస్తున్నాయట. దాంతో ఇక టాలీవుడ్ సినిమాలు తగ్గించుకోవాలని నిర్ణయించుకుందట! కనిపించిన తెలుగు నిర్మాతలతో 'వెళ్ళవయ్యా వెళ్ళు' అని కసురుకున్నట్లుగానే మాట్లాడు తోందట. దీని అర్థం అదేనేమో!





## ఆ ముద్దుకర్థమేంటో?

'ఖల్‌నాయక్' సంజయ్‌దత్ లీలలు ఎప్పుడెలా ఉంటాయో ఎవ్వరికీ తెలీదేమో! ఇటీవల ముంబాయిలోని ఓ స్టార్‌హోటల్లో జరిగిన ఫంక్షన్‌కి చాలామంది హిందీ సినీజనం హాజరయ్యారు. కనిపించిన వారితో కరచాలనం చేస్తూ, కలివిడిగా మాట్లాడుతూ గడిపిన సంజయ్‌దత్ టబూ కనిపించగానే హడావిడిగా వెళ్ళి పెదాలకు పెదాలు కలిపి ఇంగ్లీష్ కిస్సిచ్చి వదిలాడట. దీనా భావమేంటో?

ఓహో! పాత పేపర్లు కొనేవాడా? వీడినిక్కడి నుంచి తొందరగా పంపించేయడం మంచిది. లేకపోతే ఇప్పుడీ పేపర్లిచ్చే పని తనకంటు కోదూ! గబగబా వీధి గుమ్మంలోకెళ్ళి "ఈ రోజు కుదరదుట. ఇంకో రోజు ఇస్తారట". వెళ్ళమని వాడికే ఏదో రహస్యం చెప్తున్నట్టు చెప్తుంటే భయం భయంగా చూస్తూ సడన్‌గా ఈయన మెంటల్ ఎప్పుడైపోయాడు అనుకుంటూ ఓ జాలి చూపు ఒకటి విసిరి మనసంతా సానుభూతి నింపేసుకుంటూ వెళ్ళిపోయాడు పాత పేపర్లా మొహం చేసుకుని.

కాఫీ కోసం నోరు పీక్కుపోతోంది. వంటింట్లోకి ఓ పిలుపిచ్చి తన గొయ్యి తనే తవ్వుకున్నాడు. రెండు అష్టోత్తరాలూ ఒక సహస్రనామం వినపడ్డాక రెండు మూడు గిన్నెలూ రెండు మూడు ప్లేట్లూ ధమడమ లాడుతూ గంటలు మోగించాక కాఫీ వచ్చింది. పాలు తక్కువయ్యాయో ఎక్కువయ్యాయో డికాక్షన్ ఎక్కువైందో తక్కువైందో పంచదార ఎక్కువైందో తక్కువైందో అసలది కాఫీయో వేడినీళ్ళో ఏదీ కూడా ఇదమిత్థమని చెప్పలేని ద్రావకం. ఫస్టు కోటాకి ఈ కాఫీకి ఎందుకిలా టేస్టులో తేడా వచ్చింది?

"ఎక్కడ పెట్టానో ఆ ఎర్ర హ్యాండ్‌బ్యాగ్ కనబడితే ఒట్టు..." వెళ్తూ వెళ్తూ సుందరవల్లి అన్న ఆ డైలాగ్ వినబడి కాఫీ కుడితిలా ఎందుకైందో అర్థమైపోయింది.

"బతుకంతా వెతుకులాటే... ఎక్కడ పెట్టానో గుర్తుండి చావదు కదా!"

సానుభూతి చూపిస్తే ఇప్పుడదేదో తనే వెతికి పెట్టాల్సి వస్తుంది. ఆ సానుభూతేదో తనమీద తనే చూపించుకుంటూ ఆ గుక్కెడు కాఫీ ముక్కుకింద గోతిలో పోసేయటం నయం. పదకొండింటికల్లా భోజనానికి పిలుపొచ్చింది.

నోట్లో నీళ్ళూరుతూ ఆవురావురుమంటూ వెళ్ళి కూర్చున్నాడు ఎప్పుడో నెల్లాళ్ళ కిందట చేసిన కారప్పొడీ... ఈ పూట వండిన అన్నం ఉన్నాయి కంచంలో. ఓ పక్కన చారుగిన్నె... ఓ ప్రక్కన మజ్జిగ గిన్నె ఉన్నాయి డైనింగ్ టేబుల్ మీద. తను కూర్చున్న కుర్చీతో పాటు డైనింగ్ టేబుల్ కూడా దభీమని కింద పడినట్టనిపించింది.

"తినండి" తను తినడం మొదలెట్టేసింది సుందరవల్లి.

"ఇంకా ఏమిటి తినేది... ఖంగుతిన్నానుగా!"

"అబ్బా! మీరు మరీను... మనం షాపింగ్‌కి వెళ్ళాలి కదా! వంటలొండుకుంటూ వంటింట్లోనే గడిపేస్తే నేనెప్పుడు రెడీ అవగలను చెప్పండి... అందుకే ఈ పూటకిలా అన్నం ఒక్కటే వండాను. చారు రాత్రిది కాస్త ఫ్రిజ్‌లో ఉంటే వెచ్చబెట్టాను. రాత్రి పదిన్నరకి టీ.వి. సీరియల్‌లో హీరోయిన్ పడే కష్టాలు చూసి ఏడుస్తూ పడుకున్నాను. పాలు తోడు పెట్టడం మర్చిపోయాను. అందుకే రాత్రి మిగిలిపోయిన ఆ ఒక్క చెంచాడు పెరుగునీ మనిద్దరికీ సరిపడా పల్చగా మజ్జిగ చేసేశాను".

మజ్జిగ గిన్నెలోకి మళ్ళీ మళ్ళీ చూస్తూ నిట్టూర్చాడు... మజ్జిగా అది తెల్లనీళ్ళు కావూ? ఓ సున్నబొట్టేవన్నా పడి అలా తెలుపు రంగులోకి మారాయేమో నీళ్ళు!

"అసలు మీకు జాలీ దయా ఏ కోశానా లేవండీ. హీరోయిన్ కష్టాలు తల్చుకుని తల్చుకుని పక్కమీద నేనేడుస్తూ పడుకుంటే మీపాటికి మీరు గుర్రెట్టి నిద్రపోతున్నారు... ఓదార్చలేదు నన్ను..."

"టీ.వి.లో సీరియల్స్ కోసం కూడా నిన్నెక్కడ ఓదారుస్తూ కూర్చోగలన్నేను?" నీరసంగా మూలిగింది మనసు...

ఔనుగానీ... మరి ఇందాక అంత మంచి మంచి వంటల ఘుమఘుమలొచ్చాయి. అన్నం ఒక్కటే వండానంటావేంటి?" నమ్మలేనట్టు చూశాడు.

"అవా? ఆ ఘుమఘుమలు పక్క వాటా వాళ్ళవి. వాళ్ళింటికెవర్నో భోజనానికి పిల్చిందావిడ."

"ఒకవేళ మనల్ని కూడా భోజనానికి పిల్చిందేమో ఆవిడ కాస్త జ్ఞాపకం తెచ్చుకో... వెళ్ళకపోతే ఫీలవరూ వాళ్ళు?"

"అంత సీనేం లేదులెండి... నేనావిడతో మాట్లాడ్డంలేదు..."

"అదేం పాపం?"

## ఎవరిపిచ్చి వారికానందం



ఇటీవల జరిగిన ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లో భా.జ.పా. విజయభేరి మ్రోగించింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఉమాభారతికి 'వాస్తు' అంటే చాలా మోజుట! ఇప్పుడు తన కార్యాలయాన్ని వాస్తు శాస్త్రపరంగా అందంగా అనుగుణంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు ప్రారంభించారు. అవసరమైన మార్పులు చేర్పులు చేయించేస్తున్నారట!

అద్భుతంగా వాస్తుశాస్త్ర నిపుణుడైన 'మయుడు' నిర్మించిన సౌధంలో నివసించిన పాండవులకు అజ్ఞాతవాసం తప్పలేదు! ఎన్ని శాస్త్రాలు తెలిసినా, ఎన్ని మార్పులు చేసినా 'విధివిలాసం' ఎవరూ తప్పించలేరంటారు కొందరు పౌరాణికులు. **- గాయత్రి**



"పాపాలు మీవి... వాళ్ళు ఇరవై తొమ్మిది ఇంచీల టీ.వి. కొన్నారు. వాళ్ళా టీ.వి. కొన్నరోజే మీకు చెప్పాను. మనకీ అలాంటి పెద్ద టీ.వి. కొని తీసుకురమ్మని. ఇరవై ఐదు ఇంచీల ఈ మన టీ.వి. ఎక్స్చేంజి ఆఫర్‌లో మార్చెయ్యమని... మీరు వినిపించుకోవట్లేదు... అలాంటి టీ.వి. మీరు కొనేదాకా నేను వాళ్ళింటికెళ్ళను... ఆవిడతో మాట్లాడను..."

నీ మంగమ్మ శపథం నా మంచి భోజనానికి తెచ్చింది కదా ముప్పు... పక్కింట్లోంచి వస్తున్న ఘుమఘుమలు పీలుస్తూ కారప్పొడీ చారూతో జ్వరంపడి లేచినవాడిలా కతికాడు కాస్తన్నం... ఎన్నో లంఖణాలు చేసిన వాడిలా అడుగులు వేస్తూ వెళ్ళి రెడీ అయిపోయి నేను రెడీ నువ్వు రావడమే ఆలస్యం అంటూ వచ్చి టీ.వి. ఎదురుగా కూర్చున్నాడు.

ఎంతసేపు గడిచినా గదిలోంచి ఇవతలికి ఊడిపడదాయె!

"ఏమిటింకా తెమల్లేదా?"

"మీ మొగ జన్మ హాయి... జుళ్ళు... బొట్లు గిట్లు మేచింగులూ ఏవీ లేవుగా! నిమిషంలో క్రాపు దువ్వుకుని ఎగబడిపోతారు. నడు... నడు.. అంటూ ఇందాక ఎర్రచీర కట్టుకున్నాను. దానికి మ్యాచింగ్ హ్యాండ్‌బ్యాగ్ ఎక్కడ పెట్టేశానో... ఏ అలమార్లో కుప్పలో ఉందో ఎంత వెతికినా కనపడలేదు. అందుకని, ఆ చీరా జాకెట్టూ మార్చేసి ఇప్పుడు నీలంరంగు బట్టలు కట్టుకున్నాను. దీనికి మ్యాచింగ్ జడ చివర పెట్టుకునేందుకు నీలం రంగు రబ్బర్ బ్యాండ్స్ ఉన్న ప్యాకెట్ కనిపించట్లేదు. అది వెతుక్కుంటున్నాను." గదిలోంచి ఇవతలికొచ్చి విచార వదనంతో చెప్పింది. "జాకెట్ మ్యాచింగ్ వేసుకున్నావు. బొట్టు మ్యాచింగ్ పెట్టుకున్నావు. మెడలో దండ మ్యాచింగే... చేతికి గాజులూ మ్యాచింగ్‌వే వేశావు... తలలో పూలూ నీలం రంగు డిసెంబరు పూలూ... ఇంత ఇదిగా నీలం రంగులో మునిగనట్టు సింగారించుకున్నావు. ఇంక ఒక్క ఆ జడ చివరెక్కడో పెట్టుకునే ఆ చిన్న రబ్బరు ముక్క మ్యాచింగ్ దొరకలేదని గంటలకు గంటలు గడిపేస్తున్నావు కదా! ఇంకోటేదో పెట్టుకో".

"ఏమిటి? చిన్న రబ్బరు ముక్కా?" ఏదో ఘోరమైన మాట వినకూడని మాట విన్నట్టుగా ఉన్నాయి ఆ చూపులు.

"రోడ్డు మీద వెళ్తుంటే అదే ఎవరి కంటో పడుతుంది. వేరే రంగుది పెట్టుకుంది మ్యాచింగ్ కాదని అనుకోరూ? ఎంత అసహ్యంగా ఉంటుంది? తల్చుకుంటేనే సిగ్గేస్తోంది..."

## తీయందనాలు

> చిలక పలుకు తీయన
> అలక పొన్పు తీయన
> అంతకన్న చిన్ననాటి
> అనుభూతులు తీయన
>
> పైరగాలి తీయన
> పదుచుదనం తీయన
> అంతకన్నా బుల్లిపాప
> అల్లరెంతో తీయన
>
> చిలిపి తలపు తీయన
> చిగురుటెండ తీయన
> అంతకన్న ధర్మపత్ని
> అలింగన తీయన
>
> పొద్దుపొడుపు తీయన
> పూలతావి తీయన
> అంతకన్న మహనీయుల
> అడుగుజాడ తీయన
>
> మంచి కవిత తీయన
> మధు మాసం తీయన
> అంతకన్న కని పెంచిన
> అమ్మ మరీ తీయన
>
> జోలపాట తీయన బారసాల తీయన
> అంతకన్నా తేనెలూరు
> తెలుగు మహా తీయన
> తెలుగు మహా తీయన...

**సహజకవి డా॥ మల్లెమాల**

(తెలుగు జగతి సౌజన్యంతో)

జడ చివర ఎక్కడో పెట్టుకునే రబ్బర్ బ్యాండ్ మ్యాచింగ్‌లో కూడా తేడా రానివ్వని దానివి. ఆ రోజు కొనుక్కున్న చీరలకి మ్యాచింగ్ బ్లౌజ్ పీసులు తేడాగా ఎలా తీసుకున్నావబ్బా! నా గడ్డం పెరిగే దాకా బట్టల కొట్లోనే ఉన్నాంగా ఆ రోజు. "ఏమిటాలోచిస్తున్నారు?"

"అబ్బే! ఏముందీ? నీ మ్యాచింగే... పక్క వాటాలో ఆవిడ దగ్గరేమన్నా ఉందేమో ఆ రంగుది... అడిగి తీసుకురానా వెళ్ళి అని ఆలోచిస్తున్నా..."

గుత్తి వంకాయి కూరా... సాంబారు వాసనలు గాలిలో తేలితేలి వచ్చి గాలిలో తేలుతూ ఆ వాటా వైపు వెళ్ళమంటున్నాయి.

"చాల్లెండి వేళాకోళం... అయినా మీరు ఇరవై తొమ్మిది ఇంచీల టీ.వి. కొనేదాకా మన పక్క వాటాలో ఇంకోళ్ళున్నారన్న విషయం మర్చిపోండి".

"అబ్బెబ్బె! నీకోసమే ఆలోచించానంతే..."

"ఏం పర్వాలేదు. ఈ ఒక్కటీ మ్యాచింగ్ లేకపోతే కొంపేం మునిగిపోదు. పదండి... బయలుదేరుదాం".

అబ్బో! పర్వాలేదే... తనకి తెలియకుండానే తన మాట మంచి ఫలితాన్నే ఇచ్చింది. రథం కదిలింది.

ఇల్లు తాళం పెట్టబోతుంటే అడిగింది "క్రెడిట్ కార్డు పెట్టుకున్నారా జేబులో".

"రెండు జాకెట్ ముక్కలేగా కొనేది... క్రెడిట్ కార్డు దేనికి?"

"మీకెందుకులెండి కష్టం. ఎక్కడుందో చెప్పండి నేనెళ్ళి తీసుకొస్తాను".

"ఉందిలే జేబులో..." స్కూటర్ వైపు నడిచాడు.

ఎప్పుడో చదివిన కవనశర్మగారి 'అర్ధాంగుల ఆర్థిక సూత్రాలు" తన పెళ్ళయినప్పటి నుంచి అనుభవంలో చూస్తూనే ఉన్నాడు. కందిపప్పుతో మొదలెట్టి కంచిపట్టు చీర దాకా వెళ్ళిపోతుంది ఆడవాళ్ళ షాపింగన్నారు కవనశర్మగారు.

బజార్లో వెళ్తుంటే ఓ పెద్ద స్టెయిన్‌లెస్ స్టీల్ షాపు ముందు పెద్దగా అరిచింది "ఆపండి..."

ఆ షాపు ముందు స్కూటర్ స్టార్ట్ చేసుకోబోతున్న ఓ బట్టతలాయన హడలిపోయి ముందుకి తూలిపడబోయి నిలదొక్కుకుని పక్కకి చూశాడు. ఆయన కళ్ళకే కనక ఏదైనా శక్తి ఉండి ఉంటే తామిద్దరూ భస్మం అయిపోయి ఉండేవారనిపించింది.

"ఏంటి? ఈ మధ్య స్టీల్ షాపుల్లో కూడా బట్టలమ్ముతున్నారా?"

"జోకులొద్దుగానీ ఎదురింటావిడ పెద్ద స్టీల్ డ్రమ్ము కొని బాత్‌రూమ్‌లో పెట్టుకుంది. నీళ్ళ ప్రాబ్లెమ్ కదా! ఊరంతా స్టీల్ డ్రమ్ములో నీళ్ళు నింపి పెట్టుకుంటోంది. మనం కూడా అలాంటి దొకటి కొనుక్కెళ్దాం ఇప్పుడు. గంగాళం షేపులో... ఎంత బావుందో... స్టీల్‌ది..."

"కొనకపోతే ఆ ఎదురింటావిడతో కూడా మాటలు కట్టా?"

"బాగానే అర్థం చేసుకున్నారుగానీ... పదండి... డ్రమ్ము బేరం చేద్దాం".

"మనింటి పక్కనే నాలుగడుగులు నడిస్తే స్టీల్ షాపుంది కదా! కావాలంటే అక్కడ కొనుక్కుంటే అతనే వాళ్ళ పని కుర్రాడి చేత ఇంటికి పంపిస్తాడు. ఇంత దూరం నుంచి మోసుకుపోవాలా ఏంటి? మనిల్లు ఊరికావివర ఈ బజారే చివర... మనింటి దగ్గర అన్ని

రకాల కొట్లూ ఉన్నాయి. ఏం కావాలన్నా దొరుకుతాయి. రెండు నిమిషాల్లో నడిచి ఏం కావాలన్నా తెచ్చుకోవచ్చు. అక్కడేవీ కొనవు.. కొనియ్యవు" అన్నింటికీ .... ఆకరుకి పచ్చి మిరపకాయ కావాలన్నా అగ్గిపెట్టె కావా లన్నా ఈ మూలకి... ఇంత దూరం ఈ బజారు వచ్చే కొనాలంటావు. ఆ వంకని రెండు రోజులకో సారి బండిమీద ఊరేగించమంటావు... పెట్రోల్‌కెంత అవుతుందో ఆలోచించవు... ఇంటి దగ్గరేం కావాలన్నా దొరుకుతున్నప్పుడు రెండడుగులేసి వెళ్ళి తెచ్చుకోవచ్చు కదా! ఏంటో? ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవు..."

"సరెలెండి... మీ దండకం ఎప్పుడూ ఉన్నదేగా... మనింటి దగ్గర కొట్లోనే కొంది మన ఎదురింటావిడ... నేనూ అక్కడే కొంటే నా గొప్పేముంది? మెయిన్ బజారుకొచ్చి కొంటే గొప్పగానీ..."

"నీ గొప్పలన్నీ నా తిప్పలకే.... అయినా ఇంకోసారి ఆలోచించు... ఉప్పు నీళ్ళా స్టీల్ దాంట్లో స్టోర్ చేసుకోవడం ఎందుకు?"

"ఉప్పునీళ్ళో పప్పునీళ్ళో ఉన్న నీళ్ళే స్టోర్ చేసుకుంటాను...లేని నీళ్ళు నేనెక్కడి నుంచి తేగలను? మీకేం తెలియదుగానీ ఊరు కోండి..."

డ్రమ్ము ఖరీదెంతో కనుక్కుని ఖంగుతింది. తమింటి దగ్గర కొట్లోకంటే చాలా ఎక్కువే చెప్పాడు. ఎంత బేరం ఆడినా కూడా ఎక్కువ అవుతుంది అక్కడి కంటే. పైగా ఇక్కడి నుంచి ఇంటికి దీన్ని చేరవేయడానికి ఏ బండినో మాట్లాడాలి... అదో ఖర్చు... అంతా కలిసి తడిసి మోపెడు... ఆయన చెప్పినట్టు... కానీ తప్పదు... ప్రిస్టేజి కొశ్చెన్ కదా!

చాలా రోజుల తర్వాత కనిపించిన తన స్నేహితుడొకడు పలుకరిస్తే అతనితో మాట్లాడుతూ కొట్టు బయట నిలబడ్డాడు విశ్వనాథం.

సంతోషించింది సుందరవల్లి.

ఆయనగారు పక్కనుంటే బేరాలాడనివ్వరు... ఇది బావులేదని అదీ... అది బావులేదని ఇదీ... గంటసేపు చూడనివ్వరు... అన్నీ ఓలాగే ఉన్నాయిలే... ఏదో ఒకటి తీసుకో పదపద అంటారు...


అందుకే ఆ స్నేహితుడెవరో కనీసం ఓ గంటసేపైనా కబుర్లేసుకుంటే బావుండు ననుకుంటూ రంగంలోకి దిగింది.

"ఈ డ్రమ్ముకి ఈ ప్రక్కన చిన్న సొట్టలా కనపడుతోంది... ఇదొద్దు. ఇంకోటి తియ్యి..."

"అబ్బే! దీనికేమిటో ఈ పక్కన చిన్న మచ్చ ఉంది... ఇదీ ఒద్దు... ఇంకోటి తియ్యి....

## కొత్త ప్రీతిజింతా!

హృతిక్ రోషన్‌తో తీస్తున్న 'లక్ష్య' సినిమాలో ప్రీతిజింతా కొత్తగా కనిపించబోతోంది. ఈ సినిమాలో సైనికుడిగా హృతిక్ రోషన్ నటిస్తుండగా, అతని ప్రియురాలిగా నటిస్తున్న ప్రీతిజింతా హెయిర్‌స్టయిల్ సరికొత్త తరహాలో కనిపించబోతోందని ఆ చిత్రనిర్మాతలు చెబుతున్నారు. దాని కోసం ఆమె కొన్నాళ్ళు ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుందట! ఇప్పటికే వరుస హిట్లతో దూసుకుపోతున్న ప్రీతిజింతాకి ఈ చిత్రంతో హాలీవుడ్‌లో అవకాశం రావడం ఖాయమని కూడా ఆ నిర్మాతల ఉవాచ. అంటే ప్రీతి ఏ తరహాలో కనిపిస్తుందో మరి!



"ఒరే రంగా! ఓ సారిట్రారా..." కౌంటర్‌లో కూర్చున్న యజమాని పిలవడంతో ఇంకో డ్రమ్ము తెచ్చి సుందరవల్లి ఎదురుగా పెట్టి యజమాని దగ్గరకి వెళ్ళాడు ఆ కుర్రాడు.

ఆ డ్రమ్ము చుట్టూ తిరిగి శల్యపరీక్ష చేసింది సుందరవల్లి.

"ఊఁ... ఎక్కడా ఏ సొట్టా లేదు... కానీ అడుగుభాగం ఎలా ఉందో..."

అతి కష్టంమీద దాన్ని పైకెత్తింది... అంతే...

కెవ్వుమన్న కేకవినపడి ఆ కొట్టు యజమాని, కుర్రాడు... బయట నుంచి విశ్వనాథం స్నేహితుడూ పరుగెత్తుకొచ్చారక్కడికి.

అబ్బో! అమ్మో! అయ్యో!... అంటూ గోలపెడుతోంది కాలు పట్టుకుని కింద చతికిల పడున్న సుందరవల్లి.

ఓ పెద్ద భూతాన్నో దయ్యాన్నో చూసినట్టు చూస్తోంది ఆ స్టీలు డ్రమ్ము వంక. కళ్ళల్లో నీళ్ళు...

"పచ్చడైపోయింది నా పాదం" రాగం తీసింది భర్త వంక చూసి.

కుర్రాడు రంగడి మొహంలో ఆశ్చర్యం ప్రశ్నార్థకం కలగలిసిపోయాయి.

బ్రహ్మ కడిగిన పాదం అన్న పాట విన్నాడు తను...

ఝుమ్మంది నాదం సైయ్యంది పాదం అన్న పాటా విన్నాడు.

కానీ పచ్చడైపోయింది నా పాదం అన్న ఈ పాట ఎక్కడా విన్నట్టులేదే....

భర్తకి చెయ్యి అందించింది సుందరవల్లి కెవ్వుకెవ్వుమంటూనే విశ్వనాథం కళ్ళముందు కాలికట్టుతో ఆ ఆరు వారాల పాటు తన చేత సేవలు చేయించుకుంటున్న భార్య రూపం కనబడి దబ్బున నేలమీద చతికిలపడిపోయాడు తను కూడా శ్రీమతిగారి పక్కన. ☆